శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్,డిసెంబర్31,ప్రభాతవార్త** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం.హరినారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లో జిల్లా ముందంజలో ఉందని,ఇదే స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం పనిచేసి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమపథకాల లబ్ధి ప్రజలకు చేకూరేలా అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలనిసూచించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త** నూతన సంవత్సరం 2024 జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందించాలని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. న్యూ ఇయర్ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంలో మరో అవకాశం వచ్చిందన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అవధుల్లేని సంతోషంతో 2024 ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు.

## నూతన లక్ష్యాలకు చోటు ఇవ్వాలి



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం** కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటు ఇచ్చి సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం అజీజ్ జిల్లా ప్రజలకు 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అంటే కేవలం తేదీ మారటం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, లక్ష్య సాధనకు పునరంకితం కావాలని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకరమైన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికతో ముందుకు సాగాలని, ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు.

## నేడు కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్యటన

**బిట్రగుంట, డిసెంబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె మత్స్యకార తీర ప్రాంతానికి సోమవారం కేంద్ర మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రానున్నట్లు మండల అధికారులకు సమాచారం అందింది. చెన్నై నుండి జువ్వలదిన్నెకు సముద్ర మార్గాన పర్యటించి మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి చిత్రకళా పోటీలలో అమరావతి విద్యార్థులు



**పొదలకూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త** అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎనిమిదో జాతీయస్థాయి చిత్రకళా పోటీల్లో పొదలకూరు అమరావతి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరచి అవార్డులు అందుకున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో మండల స్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. తమ పాఠశాలల విద్యార్థులు అవార్డులకు ఎంపిక కావడం పట్ల అమరావతి స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతు జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తమ పాఠశాల నుండి సుమారు 20 మంది విద్యార్థులు బాల చిత్రకలసరి (గోల్డ్ మెడల్) అవార్డు అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను పాఠశాల సిబ్బందిని, తల్లిదండ్రులు అభినందించారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో నూతన సంవత్సరానికి ప్రత్యేక ఏర్పాట్లు




**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** నూతన సంవత్సరానికి సంబందించి జనవరి 1 వ తేది ఉదయం 5 గంటల నుండి మధ్యహ్నం 1 గంట వరకు తిరిగి సాయింత్రం 5 నుండి 9 గంటలవరకు భక్తులకు శ్రీవార్ల దర్శనం కల్పించడం జరుగుతుందని జొన్నవాడ మల్లికార్జునస్వామి,కామాక్షితాయి దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తెలిపారు.ఆదివారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు అధిక సంఖ్యలో విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్ధం ఉచిత దర్శనం క్యూలైన్,ప్రత్యేక దర్శనం క్యూలైన్, త్రాగునీరు, ఉచిత ప్రసాదం, చలువ పందిర,అన్న ప్రసాద విరతణ, శ్రీవార్ల లడ్డు, పులిహోర, ప్రసాద విక్రయంకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి విరుపార్ఝుల గిరికృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కోట శివరామయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్



**నెల్లూరు, డిసెంబరు31 ప్రభాతవార్త-విద్య** కోట శివరామయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర,సంక్రాతి పండుగలను పురస్కరించుకుని నగరంలోని స్థానిక రంగనాయకులపేట పిఎంఆర్ హైస్కూల్ నందు జనవరి 6నుండి రెండురోజులపాటూ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్-2024ను నిర్వహించనున్నామని నిర్వాహకులు కోట సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక పిఎంఆర్ పాఠశాలలో టోర్నమెంట్ కు సంభందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 8 సంవత్సరాలుగా తమ తండ్రి జ్ఞాపకార్ధం ఆయన పేరుతో స్థాపించిన మెమోరియల్ ఆధ్వర్యంలో రా ష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించిన ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి విలువైన బహుమతులు అందచేయటం జరుగుతుందన్నారు.ఈ ఏడాది కూడా ఎప్పటిలాగానే రా ష్ట్రస్థాయి పోటీలను జనవరి6,7 తేదీల్లో ఘనంగా నిర్వహించేందు అవసరమైన అన్నీ ఏర్పాట్టు చేయటం జరిగిందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్ని విజేతలైన వారికి ప్రదహ బహుమతిగా రూ.25వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు,తృతీయ బహుమతిగా రూ.10వేలు, నాల్గవ బహుమతిగా రూ.7వేలు, ఐదవ బహుమతిగా రూ.5వేల నగదును అందిస్తామన్నారు. ఈటోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.200 చెల్లించి వారి పేర్లను ఈనెల 5వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. అందరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. క్రీడాకారుల పేర్ల నమోదు, మరి ఇతరవివరాలు 8125111811,720740888,9440095392, 8886357777నెంబర్లకు కాల్ చేయ్యాలన్నారు. అనంతరం పోటీల బోచ్రర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి మల్లిఖార్జున, సివి.శరణ్‌కుమార్, నున్నా రమేష్, మెంటా సునీల్, అమరా వెంకటేశ్వర్లు, హనుమంతరావు, పిఈటీలు సుకుమార్,శశి, సుబ్రమణ్యం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్31,ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని కృషి చేస్తామని తెలిపారు.

## వెల్‌కమ్ టు 2024












2024 ఆంగ్ల సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నెల్లూరులో అర్ధరాత్రి యువత సందడి చేశారు. ప్రధాన సెంటర్లలో యువత కేకులు కట్ చేసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీసులు అన్ని సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వేడుకలు ప్రశాంతంగా జరుపుకునేలా బందోబస్తు నిర్వహించారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నుంచే దుకాణాల్లో సందడి నెలకొంది. సండే మార్కెట్ కిటకిటలాడింది, కేకులు, స్వీట్లు, బొకేలు కొనుగోలు చేసేందుకు నగరవాసులు క్యూ కట్టారు.

## అర్ధరాత్రి హైవేపై ఎస్పీ తనిఖీలు - కారులో తరలిస్తున్న అక్రమ మద్యం పట్టివేత



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** జిల్లాలోని వెంకటాచలం టోల్‌ప్లాజా నుండి మనుబోలు వరకు అర్ధరాత్రి ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ క్రమంలో కారులో తరలిస్తున్న అక్రమ మద్యాన్ని స్వయంగా పట్టుకుని చట్టప్రకారం తగిన చర్యలకు ఆదేశించారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అక్రమ రవాణాను నియంత్రించాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. టోల్‌ప్లాజా వద్ద సెబ్ అధికారులతో కలిసి కార్లు, బస్సులు, ఇతర వాహనాలను తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క చిరునామా, పూర్తి వివరాలు, వేలిముద్రలు సేకరించారు. అనంతరం మనుబోలు వరకు ఉన్న డాబాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నిర్వాహకులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. డాబాలలో అక్రమ మద్యం అమ్మకాలు ఉండరాదని, నిర్ణయించిన సమయానికి డాబా మూసివేయాలని ఆదేశించారు. రాత్రిపూట తిరిగే వాహనదారులను అప్రమత్తం చేస్తూ హైవేపై వాహనాల వేగాన్ని తగ్గించడానికి జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ఫేస్ వాష్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ పిల్లలు వాహనాలను నడపడమే ప్రమాదాలకు ప్రథమ కారణమని, ఇటువంటి సంఘటనలపై నిఘా ఉంచాలన్నారు. వాహనదారులు సీటు బెల్టు ధరించకపోవడం, అతి వేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ తదితర ఉల్లంఘనలకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు సిబ్బందిని ఆదేశించారు. అక్రమ రవాణా, ఇతర చట్ట విరుద్ధ అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారాన్ని డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలో ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ సీఐ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ చేసిన డిఎస్పీ వెంకటరమణ



**ఉదయగిరి,డిసెంబర్31,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో రెండు రోజుల క్రితం జరిగినటువంటి వైసీపీ,టిడిపి ఘర్షణలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు తెలుగుదేశం పార్టీ నాయకులపై నమోదైంది. ఈ కేసు విచారణలో భాగంగా కావలి డిఎస్పీ ఎం.వెంకటరమణ సాక్షులను విచారించడానికి ఉదయగిరి వచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించామని, బాధితుల వాంగ్మూలాన్ని రికార్డు చేశామని, అదేవిధంగా సాక్షులను విచారించామని కేసు దర్యాప్తులో పాటించాల్సిన నియమ నిబంధనలు ప్రకారం ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని తెలిపారు. విచారణ పూర్తిఅయిన అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు తగు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఉదయగిరి సిఐ వి.గిరిబాబు, దుత్తలూరు ఎస్సై ఉమామహేశ్వరరావు, ఉదయగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై టెలీ కాన్ఫరెన్స్



**నెల్లూరు అర్బన్,డిసెంబర్31,ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జిపిడిసి)పై జిల్లా గ్రామ పంచాయతీ అధికారులు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో 2024-2025వ సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు త్రాగునీటి సరఫరా,ఇరత అభివృద్ధి పనులపై ప్రణాళికను రూపొందించుటకు ముందుగా గ్రామ పంచాయతీలలో బాలసభ,మహిళల సభ,ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రణాళికను ఆమోదించుకోవాలి.అదే విధంగా ఈ ప్రక్రియలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండలస్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,జిల్లా స్థాయిలో ముఖ్య కార్యనిర్వహనాధికారి,జిల్లా ప్రజా పరిషత్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని,ఇ-గ్రామస్వరాజ్,జిపిడిపి పోర్టల్లో 31.01.2024లోగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పూర్తి చేయవలసిందిగా ఆదేశించామన్నారు.

## నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్31,ప్రభాతవార్త** నెల్లూరు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్ దంపతులు స్రవంతి జయవర్ధన్.ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో మీరు చేయబోయే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని,ఆ భవంతుని ఆశీస్సులతో మీరు,మీ కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ,సోమవారం మా వ్యక్తిగత పర్యటన నిమిత్తం మిమ్మల్ని అందరిని కలుసుకోలేకపోతున్నామని తెలిపారు.అలాగే ప్రజలందరూ సురక్షితమైన నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నామని చెప్పారు.

## ఘనంగా శ్రీనివాస కళ్యాణం



**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :**కోవూరులోని శ్రీ గుర్రం శ్రీరాములు శెట్టి కళ్యాణ మండపంలో మార్గశిర మాస బహుళ పంచమి ఆదివారం పంచాక్షరి బ్రాహ్మణ జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని కడు కమనీయంగా , వైభవంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు భవాని ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి, సంయుక్త కార్యదర్శి సుబ్బు ప్రసాద్, కన్వీనర్ వెంకటరమణాదేవి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని పలు శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బందికి తమ శాఖలోని మండలస్థాయి,అధికారులకు, సిబ్బందికి, జిల్లాలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఆయుఆరోగ్యాలతో వర్ధిల్లుతూ నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో కొత్త వెలుగులు సంతరించుకోవాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ఆనందోత్సవాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య, మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేనసుజన్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ(యానాదులు)ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ మందా రాణి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పరిమళ, మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ ఏ.నిర్మ లాదేవి,బాల సంరక్షణ జిల్లా అధికారి బి.సురేష్ ఎస్‌సి,ఎస్టీ,బిసి నెల్లూరు సాహాయ సంక్షేమ అధికారులు హజరతయ్య అంకయ్య ప్రసూన, తదితర శాఖల అధికారులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు అలాగే సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదురూ విజయకుమార్ బిసి సంక్షేమశాఖ వసతి గృహ సంక్షేమఅధికారుల సంఘంజిల్లా అధ్యక్షులుడాక్టర్ ఆవుల నరసింహం వేర్వేరు ప్రకటనలో అ శాఖ ఆదికారులకు , హెడబ్ల్యుఓలకు సిబ్బంది విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాంక్షలు తెలిపారు.

## ప్రజలు చూపిస్తున్న ఆప్యాయత, ఆదరణ మరువలేనిది



**కావలి, డిసెంబరు 31 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు చూపించిన ఆప్యాయత, ఆదరణ మరువలేనిదని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డు మర్రిచెట్టు సంఘం కాలనీలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని సందర్శించడం జరిగిందన్నారు. ఆ సమయంలో ప్రజలు చూపించిన ఆదరణ మరువలేనిదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరానికి ప్రజలు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వైసిపి నేతలు పేరం వెంకటేశ్వర్లు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, షేక్ చెన్నయ్య, మండలి కృష్ణారావు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, పరుసు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన గురవారెడ్డి

**మర్రిపాడు ,డిసెంబర్31,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో సీతారామపురం మాజీ జడ్పీటిసి సభ్యులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరురాజులు మండలంలోని 14పంచాయతీల్లో ఉన్న తన భారీ అనుచరగణంతో వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం ఉండి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. గతంలో కంటే సీతారామపురం మండలంలో రెట్టింపు మెజార్టీని తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే నే పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలని రాజగోపాల్‌రెడ్డి ని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో తమ అనుచరులున్నారని వారి ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వైసిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వైసిపి గెలుపుకోసం నిరంతరం పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో చిననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి, గండిపాళెం మాజీ ఎంపిటిసి సభ్యులు పాముల రమణయ్య, సర్పంచ్ లు రేనాటి సుధాకర్, ఎం.శ్రీనివాసులు, సీనియర్‌నాయకులు కొండారెడ్డి, దయాకర్, వెంకటేశ వ్వరరాజు, రేనాటి రమణయ్య, వైసిపి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవికి ప్రత్యేక పూజలు

**వింజమూరు,డిసెంబర్31,ప్రభాతవార్త** : వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ధనుర్మాసం సందర్భంగా గోదాదేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు . ఉభయదాతలు వెలుగోటి కృష్ణ-సుమలత దంపతులు స్వామివారికి ముందుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవికి, శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక అష్టోత్రం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కాసా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన



**వింజమూరు ,డిసెంబర్31,ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని దేవతామహల్ సెంటర్ నుండి భూగర్భ డ్రైనేజీ పనులకు ఆదివారం శంఖుస్థాపన చేశారు. జిబికెఆర్ ఎస్టీ కాలనీ నుండి దేవతామహల్ వరకు వచ్చే మురుగు కాలువకు అండర్ గ్రౌండ్ పెద్ద పైపులు వేసి దానిపై సిమెంటు రోడ్డు ఏర్పాటుకు పనులు ప్రారంభించారు.భూమిలోపల మురుగునీరు, దానిపైన సిమెంటు రోడ్డు ఏర్పాటు కు 60లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే ఈ ప్రాంతంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల ఉపాధ్యక్షురాలు సుమలత, ఉపసర్పంచ్ మిడదాల జయలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు వనిపెంట హైమావతి, ఎంపిటిసి సభ్యులు దేగా వంశీకృష్ణ, పల్లా పురుషోత్తం , సాదం మౌనిక, కాటం ప్రసన్న , గవ్వల మల్లిఖార్జున, నాయకులు గణపం పెద మాల కొండారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గున్నం ప్రసాద్‌రెడ్డి, మద్దూరి చిన్నికృష్ణారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, మద్దూరు గోపాల్‌రెడ్డి, కాటం రమణారెడ్డి, కొండా వెంకటేశ్వరరావ్, ఎన్.రాయుడు, బండి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల వినూత్న నిరసన



**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** అంగన్‌వాడీలు గత 20 రోజులుగా చేస్తు న్న న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టారు. పాడి గేదెకు వినతి పత్రం అందజేసి తమ సమస్యలను ఏక రువు పెట్టుకున్నారు. కనీసం ప్రభుత్వం ఇప్పటికైనా తాము చేస్తున్న సమ్మెకు స్పందించి తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అంగన్‌వాడీలు చేతులు జోడించి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## వింజమూరుకు చేరిన శ్రీరాముని అక్షింతలు





**వింజమూరు,డిసెంబర్31,ప్రభాతవార్త :** అయోధ్యలోని రామమందిరం నుండి తెచ్చిన అక్షింతలను ఆదివారం వింజమూరు పట్టణానికి చేరాయి. పట్టణంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీరాముని అక్షింతలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యర్రబల్లిపాళెం మీదుగా కొత్తూరు , నడిమూరు, పంచాయతీ బస్టాండ్ సెంటర్ల మీదుగా బంగ్లా సెంటర్ వరకు శ్రీరాముని అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామానికి సమరసత సేవా సంస్థ సభ్యులు ఈ అంక్షితలు అందజేస్తారన్నారు. జనవరి 22న రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా కనీసం 5దీపాలు వెలిగించాలని నిర్వాహకులు తెలిపారు. కందల మధుసూధన్‌రెడ్డి, గంగిశెట్టి హజరత్తయ్య, గని పరమేశ్వరరావ్, పొనూ ్నరు ప్రకాష్, బ్రహ్మయ్య , సురేష్, యల్లాల రఘురామిరెడ్డి, బాలకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి గృహ నిర్మాణాలకు 1.40 లక్షలు ఎన్ఎస్ఆర్



## ట్రస్టు నిధులు పంపిణీ

**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘం జగనన్న కాలనీలో 14 కుటుంబాలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారందరికీ ఇటీవల కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి 14 గృహాలు మంజూరు చేశారు. ప్రస్తుతం అవి చిన్న చిన్న అసంపూర్తి పనులు ఆగిపోయి ఉండడంతో స్పందించిన కోవూరు ఎమ్మెల్యే ఆదివారం స్థానిక పచ్చిపాల అతిథి గృహంలో ఆ 14 కుటుంబాలకు 1.40 లక్షల నిధులను ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా నిధులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వంసతకుమార్‌రెడ్డి , యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి,, ఉపసర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, సుధీర్‌రెడ్డి, రాజగోపాల్, జుబేర్ బాషా, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.



## కరసేవకులకు ఘన సన్మానం

**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** అయోధ్యలో రామజన్మభూమిలో భవ్యమైన రామమందిరం నిర్మించి జనవరి 22న ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం 1990, 92 సంవత్సరాల్లో కరసేవలో పాల్గొన్న కరసేవకులను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కె. ఆంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి మాట్లాడుతూ అసలు రాముడు ఈ దేశంలో పుట్టాడా అని వ్యంగంగా మాట్లాడిన కాంగ్రెస్ కమ్యూనిస్టులు నేడు మందిర నిర్మాణానికి స్వాగతిస్తున్నారన్నారు. తాము జీవించి ఉండగా ఈ రామాలయం నిర్మిస్తారా అని అనేక మంది కరసేవకులు భావించారని, అది నిజమైనందుకు నాటి కరసేవలో పాల్గొన్న వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత 500 సంవత్సరాలకు పైగా లక్షలాది మంది కరసేవకులు తమ ప్రాణాలను ఈ మందిరం కోసం బలిదానం చేశారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి, రాష్ట్ర నాయకుడు టి. సుధాకర్‌రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయకుమార్, మండల కార్యదర్శి నగేష్‌లు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గతంలో కరసేవలో పాల్గొన్న కరసేవకులు మాబత్ సింగ్, పూడి ప్రసాద్, గాదిరాజు చక్రవర్తి, మొలకల శ్రీనివాసులురెడ్డి, జెట్టి వేణు, దేవరం శ్రీకర్‌రెడ్డిలు నాడు కరసేవలో తాము పాల్గొన్న మధుర క్షణాలను సభకు వివరించారు. ఈ సందర్భంగా 30 మంది కరసేవకులను



శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## పెన్షన్ పంపిణీలో ప్రజాప్రతినిధులు, నేతలు తప్పక పాల్గొనాలి

**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త** : జనవరి నెల నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లను 3 వేలకు చేస్తున్నారని, మానిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. స్థానిక పచ్చిపాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ లేదని, ఇంకా కొన్ని రాష్ట్రాల్లో కేవలం 500 పింఛన్లు ఇస్తున్నారన్నారు. జనవరి నెల నుంచి ఇవ్వబోయే 3 వేలు పెన్షన్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు , గృహ సారథులు తప్పక భాగస్వాములు కావాలన్నారు. పింఛన్లు పంపిణీ చేసిన తర్వాత నాయకులు తమకు ఫోన్ చేసి సమాచారం తప్పక ఇవ్వాలన్నారు. త్వరలో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో గృహ సారథులు నాయకులు సమన్వయం చేసుకుని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా ఈ నెలల పాటు ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చూపకుండా పార్టీ కార్యాక్రమాల్లో పాల్గొని సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని పీఠం ఎక్కించాలనే లక్ష్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఘనంగా కేక్ కట్ చేసి ఆదివారం ఉత్సాహంగా ప్రీ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

– నూతన పాటను ఆవిష్కరించిన రజిత్‌కుమార్‌రెడ్డి రానున్న ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లాకు చెందిన గద్దర్ పాడిన ఒక వినూత్న గేయాన్ని ఆదివారం వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ గేయం నాయకుల్లోనూ, కార్యకర్తల్లోనూ మంచి హుషారు రేకెత్తించింది. ఈ సందర్భంగా నాయకులు , కార్యకర్తలు ప్రత్యేకంగా ప్రసన్నకుమార్‌రెడ్డి, రజిత్‌కుమార్‌రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వంసతకుమార్‌రెడ్డి , యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు

## కోవూరు సీఐగా శ్రీనివాసరావు



**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్‌గా టీవీ శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా ఏసీబీలో సీఐగా పనిచేస్తున్న శ్రీనివాసరావు కోవూరు సీఐగా బదిలీ అయ్యారు. ఆదివారం ఆయనను కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. సర్కిల్‌లో శాంతి భద్రతల పరిరక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశ మందిరంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ఇళ్ల వద్దే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించడం , పోలీసుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్దంగా ఏమైనా కార్యక్రమాలు చేపడితే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం , వింత శబ్దాలతో కూడిన బైక్ రేసింగ్‌లు పాల్పడితే అటువంటి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మద్యం దుకాణాలు కూడా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు మాత్రమే పాటించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పక్కాగా నిర్వహించడం జరుగుతుందని, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## 12వ రోజుకు చేరిన ఉద్యోగుల సమ్మె



**నెల్లూరు అర్బన్,డిసెంబర్31,ప్రభాతవార్త** సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె 12వ రోజు నెల్లూరు కలెక్టరేట్ ఎదుట జరిగింది. ఈ సమ్మెకు సమగ్ర శిక్ష రాష్ట్ర నాయకత్వాన్ని విద్యాశాఖ మంత్రివర్యులు చర్చలకు పిలిచి అందులో మా న్యాయమైన సమస్యలు గురించి ఒక్కదాని కూడా స్పందించలేదు. ప్రభుత్వం కావాలని మా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిస్తూ మేము అడిగిన డిమాండ్లు ఏ ఒక్కటీ కూడా సానుకూలంగా స్పందించలేదని, ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కూడా సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ రోజు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగాజిల్లా ఏపిటిఎఫ్‌జిల్లా నాయకత్వం మాకు సంఘీభావం, మద్దతు ప్రకటించి ఎన్నో నెలల నుంచి జీతాలు లేక ఇబ్బంది పడుతున్న మాకు నూతన సంవత్సరం రోజు అయినా సంతోషంగా గడపండి అని10వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. అలాగే విడవలూరు మండి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు జీతాలు లేక, చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న మమ్మల్ని చూసి చలించి మూకు 10,500రూ ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు నెల్లూరు జిల్లా ఆపస్ ఉపాధ్యాయ సంఘం మద్దతు, సంఘీభావం ప్రకటించింది. మీ సమస్యలు పరిష్కారం కాకపోతే మీ తరుపున మేము కూడా ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొని మీ అందరికీ అండగా ఉంటామని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు పలికాయి. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో రోజుకు చేరుకున్న నెల్లూరు మున్సిపల్ కార్మికుల సమ్మె




**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్31,ప్రభాతవార్త** ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా నెల్లూరు మున్సిపల్ కార్మికుల విధులు బహిష్కరించి, నిరవధికంగా చేస్తున్న సమ్మె 6వ రోజుకు చేరింది. ఆదివారం స్థానక గాంధీ బొమ్మ సెంటర్ వద్దనున్న స్వతంత్ర పార్కు నుండి విఆర్‌సి సెంటర్ వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా ర్యాలీలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) నగం నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్ష సాధింపులు, బెదింపులలో భాగంగా ఉద్యోగాలు తొలగిస్తామని 12మందికి నోటీసులు అధికారులు జారీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయకుండా బెదింపులకు పాల్పడటం సరికాదని తెలిపారు. బెదిరింపునోటీసులు జారీ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా నిర్భంధాలు ప్రయోగించిన తగ్గే ప్రసక్తే లేదని తెలియజేశారు. చాలీచాలని జీతాలతో బ్రతుకులతో అల్లాడుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి.డి.వైఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ నాయకులు అశోక్, సునీల్, కృష్ణ, బాలు, మరియమ్మ, కొండమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కడే ఒంటరిగా ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం** నియోజకవర్గ పరిధిలోని 27వ డివిజన్ ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రతి ఒకకరిని పేరుపేరునా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని శ్రీధర్‌రెడ్డి కోరారు.

## మేకపాటిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాముల రమణయ్య



**ఉదయగిరి,డిసెంబర్31,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గండిపాలెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో గడిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన ఆమె భర్త రమేష్,గ్రామస్తులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పాముల రమణయ్య మాట్లాడుతూ 2024కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు ముందుగా తెలియజేయడానికి గ్రామస్తులతో కలిసి వచ్చినట్లు ఆయన తెలిపారు. గండిపాలెం గ్రామానికి సంబంధించిన విషయాలు చర్చించిన అనంతరం గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే పరిష్కరించడానికి కృషి చేస్తానని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, కూర్మయ్య, సుమన్, రాజా, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన హారికకు అభినందనలు



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బిబి .జెడ్.పి బాలికల ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఆరమాల హారిక జాతీయ స్థాయిలో చిత్రలేఖనం పోటీలలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా డాక్టర్ చీదరాల చెన్నయ్య, కె .మురళీమోహన్‌రాజు హారికను అభినందించారు. చెన్నయ్య మాట్లా డుతు హారిక భవిష్యత్తులో మరెన్నో బహు మతులు సాధించి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆయన కాంక్షించారు.

## పేదలకు దుప్పట్లు పంపిణి చేసిన సంగం తహసిల్దారు



**సంగం డిసెంబర్ 31 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు నాగరాజు కొలగట్ల గ్రామంలోని గిరిజన కాలనీలో పేదలకు దుప్పట్లు పంపిణి తన మంచి మనస్సును చాటుకున్నారు. గతంలో కూడా ఆయన ఇలాంటి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. పేదవారికి ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడు ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. 28 మంది గిరిజనులకు ఆయన దుప్పట్లు పంపిణి చేశారు. డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## రామజన్మభూమి కరసేవలకులకు సన్మానం



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీరామజన్మభూమి అక్షితలు ట్రస్టు ఆద్వర్యంలో 1992 డిసెంబర్ 6న బుచ్చిరెడ్డిపాళెం నుండి కరసేవలో పాల్గోన్న 42 మంది కార్యకర్తలకు శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి కోటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్‌చాలక్ బాలు సుబ్బారావు, బిజెపి జిల్లా అద్యక్షులు వంశీధ ర్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ బుచ్చి కన్వీనర్ ఇనమదుగు వెంకటరమణారెడ్డి, కేతిరాజుకేశవయ్య, నేలనూతల శ్రీదర్ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతు రామ జన్మభూమిలో భవ్యమైన రామ్‌మందిరాన్ని జనవరి 22 వ తేదిన విగ్రహాప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి దేశ ప్రజలందరు ప్రతి ఇంటికి ఆహ్వానం రాములవారిపటం, రామజన్మభూమి అక్షింతలు అంజేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమం జనవరి ఒకటోవ తేది నుండి 6 వతేదిలోగా దేశవ్యాప్తంగా 22 కోట్లకుటుంబాలకు చేరాలని యోజన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరసేవలో పాల్గోన్న బుచ్చి ప్రాంతానికి చెందిన 42 మంది కరసేవకలను సన్మానించారు.

## పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించాలి

**కావలి రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్లను 2024 సంవత్సరానికి సంబంధించి జనవరి, ఫిబ్రవరి నెలలో ట్రెజరీ కార్యాలయంలో కానీ, కావలి పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కానీ, ఏదైనా నెట్ సెంటర్లలో కానీ ఇవ్వాలని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధార్‌కార్డు, పిపివో నెంబరు, పిపివో ఐడి నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబరు, ఫోన్ నెంబరు తప్పని సరిగా సమర్పించాలని కోరారు. కావున సర్వీస్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు సకాలంలో తమ లైఫ్ సర్టిఫికేట్లు ఇవ్వాలని కోరారు.

## వైకాపా మండల బిసి సెల్ అధ్యక్షుడుగా పోలిబోయిన మల్లికార్జున




**వరికుంటపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** : మండల వైకాపా బిసి సెల్ అధ్యక్షుడుగా వరికుంటపాడు గ్రామానికి చెందిన పోలిబోయిన మల్లికార్జున యాదవ్‌ను ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. పార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా సేవలందిస్తూ, మేకపాటి కుటుంబంతోనే రాజకీయ ఓనమాలు నేర్చి, నేడు మండల బిసి సెల్ అధ్యక్షుడుగా నియమకం అయ్యారు. ఈ సందర్భంగా పోలుబోయిన మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవిని అప్పగించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభనవ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మండంలోని బిసి లను ఏకతాటిపైకి తీసుకువచ్చి రా నున్న ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రజల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు పదవి రావడానికి కృషి చేసిన మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులకు, పార్టీ జిల్లా ఈసి మెంబర్ మాగంటి శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల బిసి సెల్ అధ్యక్షుడుగా పోలుబోయిన మల్లికార్జున నియమకం కావడంతో మండలంలోని బిసి సంఘ నాయకులు, పెద్దలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రెండు నుండి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమము

**వరికుంటపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** : జనవరి రెండవ తేది నుండి 30 వ తేది వరకు మండలంలో గాలికుంటు వ్యాధి టీకాల ప్రత్యేక కార్యాక్రమము జరుగుతుందని మండల పశు వైద్యాధికారి ఎస్ రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మూడు ప్రత్యేక టీంలు ఆయా గ్రామల్లో కి వచ్చి జీవాలకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. 2 వ తేది తూర్పు బోయమడుగుల, వేంపాడు, పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో ,5 న గువ్వాడి, 6 న తూర్పు రొంపిదొడ్ల, యర్రంరెడ్డిపల్లి, 7 న భాస్కరాపురం, 8 న వరికుంటపాడు, విరువూరు, 9 న నారసింహాపురం, 10 న రామాపురం, 12 న ఇస్కపల్లి, తొడుగుపల్లి, 13 న టి.కొండారెడ్డిపల్లి ,14 న అలీవేలుమంగాపురం, 15 న నల్లబోతులవారిపల్లి, మహ్మదాపురం, 16 న కాంచెరువు, 17 న తిమ్మారెడ్డిపల్లి, 18 న దామంచర్ల, తోటలచెరువుపల్లి, 20 న తూర్పు చెన్నంపల్లి, గణేశ్వరాపురం, 21 న గొల్లపల్లి , 22 న జడదేవి, 23 పామూరుపల్లి, 24 న దక్కనూరు, 25 న కనియంపాడు, తూర్పుపాళెం, 26 న నార్తు కొండాయపాళెం, 27 న ఇస్కపల్లి, రామదేవులపాడు, 29 జి.కొండారెడ్డిపల్లి, 30న అలీవేలుమంగాపురం గ్రామాల్లో గాలికుంటు వ్యాధి టీకాలను వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం జాతీయ పశువ్యాధి నియంత్రణ ఫథకములో భాగంగా ప్రతి జీవానికి ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు.

## శబరిమల యాత్రకు పయనం అయిన అయ్యప్పలు



**వరికుంటపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** : అకుంఠ కఠోర దీక్ష తో అయ్యప్ప మాల ధరించి నలభై ఒక్క రోజు అయప్ప నామ స్మరణలో మునిగిన అయప్ప మాలధారులు ఆదివారం స్థానిక రామాలయంలో ఇరుముడులు కట్టించుకొని శబరియాత్రకు తరలివెళ్ళారు. ఉదయం నుండి గణపతి హోమం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టించుకొని, కుటుంబ సభ్యులు, బంధువుల ఆనందోత్సవాల నడుమ శబరి యాత్రకు తరలివెళ్ళారు. వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఇరుముడులు కట్టే రామాలయం వద్దకు వచ్చి అయ్యప్ప స్వాములను కలిసి పూలమాలలతో పూజించారు. ఈ కార్యక్రమములో వైకాపా నేతలు షేక్ అలీ అహ్మద్, మందలపు తిరుపతినాయుడు, బొడ్డు వెంకటేశ్వర్లురెడ్డి, పోలుబోయిన మల్లికార్జున యాదవ, దొంతిరెడ్డి జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలల బాధలు తెలుసుకున్న జనసేన నేత అళహరి సుధాకర్



**కావలి రూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట బస్టాండ్ సమీపంలో వున్న ఆటో స్టాండ్‌లోని ఆటో డ్రైవర్లను ఆదివారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ కలిశారు. వారి సాధక, బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడారు. కావలి, పరిసర ప్రాంతాలలోని ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం ఒక పక్క 10 వేల రూపాయలు ఇస్తూ ఇంకో రూపేణా తుమ్మలపెంట రోడ్డు సరిగా లేనందున అక్కడ ఆటో డ్రైవర్లు రాకపోకలు కొనసాగించడంతో రిపేర్లకు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లు వారికి వచ్చే సంపాదన రిపేర్లకు ఖర్చు పెడతారా లేక కుటుంబ పోషణకు ఖర్చు పెట్టాలో తెలియని పరిస్థితిలో వున్నారని తెలిపారు. ఇంకో మూడు నెలలో జనసేన, టిడిపి ప్రభుత్వం వస్తుందని ఆటో డ్రైవర్లకు తప్పక న్యాయం జరుగుతుందనితెలిపారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మేడలో బంగారు సరుడు చోరి


**వరికుంటపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** : పశువుల మేత కోసం పొలంలో గడ్డి కోస్తుండగా గుర్తు తెలియని దుండగడు మహిళను బెదిరించి, ఆమె మెడలోని బంగారు సరుడును లాక్కెళ్లిన సంఘటన ఆదివారం ఉదయం వరికుంటపాడు లో జరిగింది. స్థానికలు తెలిపిన వివరాల మేరకు అంద్రావారిపల్లె కు చెందిన మద్దిరెడ్డి సీతారావమ్మ బిసి హస్టల్ సమీపంలోని జాతీయ రహదారి వెంబడి తమ పొలంలో గడ్డి కోస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి పోలంలోకి ప్రవేశించి వెనుక వైపు నుండి ఆమె త్రోసి మెడలోని బంగారు సరుడును, ఓ బంగారు కమ్మను లాక్కోని పరారయ్యాడు. ఆమె కేకలు వేయడంతో దగ్గరలో ఉన్న వారు అక్కడి వెళ్ళగా అప్పటికే దుండగుడు పరారయ్యాడు. ఆమె స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి ,దుండగుడి కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రం బ్రిటీష్ పాలనను తలపిస్తుంది



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం** జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం బ్రిటీష్ పాలన తలపిస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. ఆదివారం నంగరంలోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వారికి ఘన స్వాగతం పలి కారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి ప్రతి షాపుకెళ్లి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభిశృద్ధిని తెలియజేస్తూ వైసీపీ అరాచకాలను వివరించారు. నారాయణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం దెబ్బకి చిరువ్యాపారుల కళ్లల్లో నీళ్లొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్రాలో బ్రిటీష్ పాలన తలపిస్తోందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధల మాటలు విన కుండా వారికి ఉన్న చట్టపరమైన అధికారాలను అమలు చేసి, ప్రజలకి సేవ చేయాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తిచేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే టిక్కెట్లు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఎందుకంటే ఆ నియోజకవర్గంలో పరిపాలన భాగాలేదని వైసీపీ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ఒప్పుకున్నట్టేనన్నారు. ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యేలు పరిపాలన భాగా చేయలేదన్నది తేటతెల్లమైపోయిందన్నా రు. ఇలాంటి దౌర్భాగపు పరిపాలనని ప్రజలు ఇన్నాళ్లు సహించరని తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి మా నిర్ణ యాన్ని అప్పుడు బయట పెడతామని ప్రజలు చెడుతుండటం సంతోషకరమన్నారు. 2024లో ప్రజలందరికి మంచి జరగాలని, ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, 6వ డివిజన్ అధ్యక్షులు కొండ ప్రవీణ్, డివిజన్ ఇన్‌ఛార్జి పూర్ణ, జనరల్ సెక్రటరీ సాయి, యూనిట్ ఇన్‌చార్జీలు నరహరి, రామకృష్ణ, బూత్ కన్వీనర్ రవి, రాజేశ్వరి, మేంట బ్రహ్మం గుప్త, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బీఎల్ఏ కవిత, విజయ దుర్గ, టీడీపీ ముఖ్య నేతలు నా యకులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణాన్ని అన్ని కోణాల్లో మెరుగుపరుస్తాం



**కావలి, డిసెంబరు 31 ప్రభాతవార్త** కావలి పట్టణాన్ని సమస్యల రహి త కావలిగా తీర్చిదిద్దుతామని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం కావలి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనలు, సలహాలు మేరకు వివిధ కార్యక్రమాల్ని చేపట్టి ప్రజలకు జవాబుదారితనంగా పనిచేస్తామన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మెలో వున్నారన్నారు. అందుచేత శానిటేషన్ పరంగా ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. రానున్న రోజులలో ఈ సమ్మె ఉధృతమయ్యే పరి స్థితులు కనపిస్తున్నాయన్నారు. ఈ సమ్మెను ఎదుర్కొంటూ శానిటేషన్‌ను మెరుగుపరిచే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. 40 మంది ప్రైవేట్ శానిటేషన్ కార్మికుల చేత శానిటేషన్‌ను మెరుగుపరుస్తున్నామన్నారు. చెత్తాచెదారాలను తొలగిస్తున్నామన్నారు. ఆయా వార్డుల శానిటేషన్ సచివాలయ కార్యదర్శులకు కానీ తనకు కానీ నేరుగా ఫోన్ చేస్తే సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. మున్సిపాల్టీ పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయాలని కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

**ట్రాఫిక్‌కు ప్రత్యేక చర్యలు, పార్కింగ్ సౌకర్యం...** కావలి పట్టణ ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్య ఎక్కువుగా వుందని తెలిపారు. పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ తెలిపారు. ప్రతి షాపు ముందు బండ్లు అన్ని రోడ్ల మీద పెడుతున్నారన్నారు. అందుచేత ఎమ్మెల్యే సూచనల మేరకు ట్రంకురోడ్డులో పలుచోట్ల వాహనాల పార్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. పోలీస్, మున్సిపల్ యంత్రాంగాలు సమన్వయంతో ప్రత్యేకచర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు సహకరించాలన్నారు.

**11 కోట్లతో రోడ్లు, కాలువల నిర్మాణం...** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 28 సచివాలయాల సంబంధించి 11 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కమిషనర్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎక్కడ రోడ్లు, కాలువలు అవసరమో గుర్తించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఒకటిన్నర కోటితో పనులు జరుగుతున్నాయన్నారు. పోలేరమ్మ జాతరను పురస్కరించుకుని కావలి శివాలయం రోడ్డును కోటి రూపాయలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే అమృత పథకం పనులకు సంబంధించి 90 శాతం పూర్తయ్యాయన్నారు. మిగిలిన పది శాతం పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ నీరు అవసరమో అక్కడ పైప్‌లైన్లకు కనెక్షన్లు ఇస్తున్నామన్నారు. అలాగే స్ట్రీట్ లైట్లు సంబంధించి స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. కావలి పట్టణ డివైడర్లలో ఎల్ఇడి రోప్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డివైడర్ల మధ్యలో వెళ్తున్న కేబుల్ వైర్ల నిర్వాహకులతో చర్చించి ఆ వైర్లను తొలగిస్తామన్నారు. పట్టణాన్ని కాంతివంతంగా తయారు చేస్తామన్నారు.

**మందాటి చెరువు ప్రాంతంలో ఓపెన్ జిమ్...** కావలి పట్టణ మందాటి చెరువు ప్రాంతంలో ప్రజల ఆరోగ్యం కోసం అధునాతన సౌకర్యాలతో 'ఓపెన్ జిమ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి పట్టణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో పయనించాలన్నదే ఎమ్మెల్యే ఉద్దేశమన్నారు. అలాగే జగనన్న సురక్ష ఫేస్ 2 కింద వారానికి ఒక సచివాలయం వద్ద ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావలి పట్టణ ఉత్తర శివార్లలోని స్మశాన వాటిక పక్కన వున్న డంపింగ్ యార్డు స్థలాన్ని ఆహ్లాదకరమైన పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు. కావలి పట్టణంలో అభివృద్ధి పనులు జరగాలంటే ప్రజలు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వెంటనే చెల్లించి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. కావలి ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎఐటియుసి మున్సిపల్ వర్కర్ల సమ్మె 3 నుంచి




**కావలి, డిసెంబరు 31 ప్రభాతవార్త** ఎఐటియుసి మున్సిపల్ వర్కర్లు జనవరి 3వ తేది నుంచి సమ్మె చేస్తున్నట్లు ఎఐటియుసి నేతలు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎఐటియుసి నియోజకవర్గ కన్వీనర్ ఎండ్లూరి రవి, గౌరవాధ్యక్షుడు కొప్పర్తి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడారు. ఎఐటియుసి రాష్ట్ర ఆదేశాల మేరకు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎఫ్‌లు, వారికి అందించే వస్తు సామాగ్రిని వెంటనే అందజేయాలన్నారు. ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. డిమాండ్లను పది రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పి 20 రోజులు కావస్తుందన్నారు. స్పందన లేదన్నారు. అలాగే ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ వారిని పర్మినెంట్ చేయాలన్నారు. నిత్యావసర సరుకులు, హెల్త్ పరంగా చర్యలు చేపట్టాలన్నారు. మా న్యాయమైన కోర్కెలు నెరవేర్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరికలు చేశారు.

## అన్ని వర్గాలకి సమన్యాయం చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త- వైద్యం** అన్ని వర్గాల ప్రజలకి సమన్యాయం జరగాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, వసంతోపుకు చెందిన పోలిపోగు నారాయణ, వారి మిత్రబృందం నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భవిష్యత్తు తరాలకు మంచి రోజులు రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలను గిరిధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని గిరిధర్‌రెడ్డి కోరారు. కార్యకర్తల సంక్షేమం, గౌరవం ఎక్కడా తగ్గకుండా చూసుకుంటాం, మరో రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి అధికారంలోకి రాబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్ ఇన్‌ఛార్జి కంటే సాయిబాబా, జలదంకి సుధాకర్, కార్పొరేటర్ చేజర్ల మహేష్, 20వ డివిజన్ అధ్యక్షులు దారా మల్లి, టీడీపీ నాయకులు దిలీప్ రెడ్డి, పోతురాజు రవి, నవీన్, ఎం.శ్రీనివాసులు, బాల సిద్దయ్య, డేవిడ్, హెచ్ఎస్ రెడ్డి, సీహెచ్ శ్రీనివాసులు, డి.మధు, వెంకటేష్, జే.మధు, శివ, మణికంట, సాగర్, విజయ్ కుమార్, కోటయ్య, విష్ణు, సాయి పవన్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, గరికపాటి వెంకటేష్, ప్రమోద్, జాహ్నవి, మంగమ్మ, పోలమ్మ, పద్మమ్మ, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా కృష్ణంరాజు



**మర్రిపాడు, డిసెంబర్31, ప్రభాతవార్త** : వైసిపి జిల్లా యువజన విభాగ సంయుక్త కార్యదరి ్శగా సీతారామపురం కు చెందిన పాలగిరి ముద్దుకృష్ణంరాజును నియమిస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో ముద్దుకృష్ణంరాజు రాజగోపాల్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి మండల యూత్ అధ్యక్షుడిగా సీతారామపురంకు చెందిన కనుమర్లపూడి పవన్‌కుమార్‌ను నియమించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తనకు జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీగా పదవిని కల్పించిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి , తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ జడ్పీటిసి సభ్యులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరురాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం యువతను కలుపుకొనిపోయి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు.

## దున్నపోతుకు అర్జీ



**ఆత్మకూరు, డిసెంబర్31, ప్రభాతవార్త** : గత 20రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆదివారం తమ నిరసనను వినూత్న రీతిలో తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదంటూ దున్నపోతుకు వినతిపత్రం అందజేసి ఇప్పుడైనా తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన తమ సమస్యల పట్ల ప్రభుత్వం దున్నపోతుమీద వాన కురిసినట్లు వ్యవహరిస్తోందని అందుకు నిరసనగా దున్నపోతుకు అర్జీ ఇచ్చామన్నారు. ఆత్మకూరు ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి.రాధ, సభ్యులు కె.రమణమ్మ, ఎం.డి.గుల్జార్, సెక్టార్ లీడర్ ఆర్.సుప్రజ, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎ.నాగయ్య, సిపిఎం నాయకులు డేవిడ్‌రాజ్, హెల్పర్లు పద్మ, ఆదిలక్ష్మి, సుక్కుబాయమ్మ , అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## జిఎమ్‌కె సహకారంతో విద్యుత్ దీపాలను అమర్చిన సర్పంచ్



**ఉదయగిరి, డిసెంబర్31, ప్రభాతవార్త** ఉదయ గిరి మండలం గండిపాలెం గ్రామంలో వీధి లైట్లను సర్పంచ్ గొల్లపల్లి కల్పన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జి.ఎమ్.కె అధినేత గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి, పాముల రమణయ్య సహకారంతో లక్ష రూపాయలు విలువచేసే విద్యుత్ దీపాల సామాగ్రిని సర్పంచ్‌కి అంద జేశారని తెలిపారు. తనసొంత నిధులతో గ్రామాభివృద్ధి కోసం గుంటపల్లి మాలకొండయ్య అందించిన సహాయ సహకారానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన అందించిన సహకారంతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి పండుగరోజులలో గ్రామ వీధుల్లో చీకటి లేకుం డా చేస్తామని తెలిపారు. సర్పంచ్ భర్త రమేష్, ఎలక్ట్రిషన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10వేలు జరిమానా

**వలేటివారిపాలెం డిశంబరు 31, ప్రభాతవార్త** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడితే రూ.10వేలు జరిమానా, 6నెలలు జైలు శిక్ష విధించనున్నారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలుకు విరుద్ధంగా వ్యవహరించే మందుబాబులకు సంబందించి ముమ్మరంగా డిటెక్షన్ టెస్ట్‌లు నిర్వహించనున్నట్లు ఎస్సై బి.బి. మహేంద్రనాయక్ తెలిపారు. ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

FOR SALE

★ LAND FOR SALE IN PEDURU (పేడూరు) Nellore. Property of 144 Ankanam (10368sq.ft), East facing with 30ft road. Contact Owner: SOMI REDDY SAMATHA Ph: 9502533849.

(Ro.No.42807)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగాపాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ప్రజలందరికి సుపరిపాలన అందిస్తా

**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం** నగరం 4వ డివిజన్‌లో దీనదయాల్ నగర తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని గడపగడపకు వెళ్లి .. ప్రతి ఒక్కరిని నారాయణ, ఆయన సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధు, శరణిలు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ మేని ఫెస్టోను వివరిస్తూ ఈ ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలను ప్రజలకి తెలియజేశారు. 2014 నుంచి 2019 వరకు నిరుపేదలందరికి టీడీపీ ప్రభుత్వం హై క్వాలిటితో ఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 11 లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఎలక్షన్ కోడ్ రావడంతో ఇళ్ల పంపిణీ ఆగిపోయిందని, లేకపోతే మేమే ఇచ్చేవాళ్ళమన్నారు. ఆ ఇళ్లను ఎంతో నాణ్యతగా నిర్మించడం జరిగిందన్నారు. బ్రహ్మాండంగా ఇళ్లు కడితే వాటికి ఈ ప్రభుత్వం రంగులన్ని మార్చేసిందన్నారు. నిరుపేద కుటుంబాలలోని చిన్నారులందరూ ఆడుకోవాలన్న ఉద్దేశంతో రూ.కోటి రూపాయలతో పార్కును నిర్మించడం జరిగిందన్నారు. అవన్నీ ఈ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని మండిపడ్డారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుందని, ప్రజలందరికి మంచి పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## సమ్మెలోకి వెళుతున్న ఎఐటియుసి మన్సిపల్‌కార్మికులు

ఆత్మకూరు ,డిసెంబర్31,ప్రభాతవార్త : తమ సమస్యల సాధనకోసం ఆత్మకూరు మున్సిపాల్టీలోని ఎఐటియుసి అనుబంధ కార్మికులు సమ్మెలోకి వెళుతున్నట్లు పిలుపునిచ్చారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్‌కమీషనర్‌కు తమ సమ్మె నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఓ వర్గం సమ్మెలో ఉండడంతో వీరు కూడా సమ్మె బాట పడితే మున్సిపాల్టీ పాలనావ్యవస్థ స్థంభించి పారిశుధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.




## రాములోరి సేవలో మేము సైతం అంటు భక్త బృందాలు



**కలువాయి డిసెంబర్ 31 ప్రభాతవార్త** రాములోరి సేవలో మేము సైతం అంటు కథం తొక్కుతు భక్త బృందాలు వీరితోపాటు మహిళలు ప్రత్యేక అలంకరణలో పండుగ వాతావరణం తలపిస్తు రామనామస్మరణతో పులకిస్తు నాగ రసంకీర్తనలో సంరిస్తు తరించారు.అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రతి గడగడపకు అయోధ్య శ్రీరామ అక్షితల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించగా ఇందుకు కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమం˘సతా సేవా పొండేషన్ ఆద్వర్యంలో ఆదివారం కలువాయిలో ఈకా ర్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన హిందూధార్మి సమ్మే ళనంలో కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ,సమరసతా సేవా పొం డేషన్ లలితా పారాయణ బృందం సభ్యులతోపాటు పలుహిందూధార్మిక సంస్థల నిర్వాహకులు భజన బృందాలు,రామభక్తులు పెద్దఎత్తున పాల్గొ న్నారు.గ్రామదేవత కలువాయమ్మ అమ్మవారి దేవస్థానం నుండి శ్రీషి ర్డిసాయిబాబా ఆలయం వరకు స్వామి వారి అక్షితల కలిశాలను తలపై ఉం చుకొని భక్తి శ్రద్దలతో ఉత్స వ మహోత్స వ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వ హించారు.పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అక్షితలతోపాటు స్వామి వారి కరపత్రాలు చిత్రపటాలను అందజేశారు.అనంతరం సాయిబాబా ఆలయం లో,గిరిజన కాలనీలో అన్న ప్రసాద వితరణ అందజేశారు.



















